సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం । 28 । డిసెంబర్ । 2024 । పేజీలు : 20



## రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో



# ఆనందారణ్యం..!
# ఆధ్యాత్మికం బ్లాక్ బెర్రీ..!

ములుగు జిల్లాలో
- 5 ఎకరాల్లో బ్లాక్ బెర్రీదీవి
- బీచ్ వాలీబాల్, షటిల్ వంటి ఆటలు
- కోరుకున్న భోజనం
- తీర్చిదిద్దిన పర్యాటకశాఖ
- త్వరలోనే ప్రారంభం
- ట్రయల్ రన్ చేసిన మంత్రి సీతక్క

తాడ్వాయి, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య): పచ్చని ప్రకృతి పిల్లగాలులు.. సెలయేళ్లువాటర్ ఫాల్స్.. మధ్యన వన్యప్రాణులను చూస్తూ గడిపే ఆ ప్రశాంతతే వేరు ..దీనికి ఆధ్యాత్మిక వాతావరణం తోడైతే గనక అక్కడి నుంచి కదల బుద్ధి కాదు.మరి కొంత సమయం గడిపితే బాగుండు అనిపిస్తుంది.ఇదే అనుభూతి ములుగు జిల్లాలోని తాడ్వాయి పస్రామధ్యలోని ముండ్యాలతోగు సమీపం లోని బ్లాక్ బెర్రీ ప్రాంతంలో పర్యాటకులను ఆకర్షిస్తుంది.అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.చుట్టూ ఇసిక దిబ్బలు బీచ్,వాలీబాల్ సదుపాయం కలర్‌ఫుల్ లైట్స్,క్యాంపైర్ కోరుకున్న భోజనం ఎక్కడో విదేశాల్లో కనిపించే ఇలాంటి అనుభూతిని మన రాష్ట్రంలో కల్పించేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ ఏర్పాటు చేస్తుంది. ములుగు జిల్లాలోని బ్లాక్ బెర్రీ పేరిట ఓ ఐలాండ్ ను తీర్చిదిద్దుతుంది. కుటుంబంతో సహా ఒక రోజంతా అడవిలో మిగతా 2లో..

## నల్లబెల్లి మండలంలో
# పులి సంచారం..?

భయాందోళనలో ప్రజలు



8 లో

కాటారం మండలంలో
## దారుణ హత్య

భూ తగాదాలకు ఒకరు బలి 6 లో







# పోరు కన్నా..
# ఊరు మిన్న

మన ఊరికి తిరిగి రండి

అజ్ఞాత మావోయిస్టులకు ఎస్పీ శబరీష్ పిలుపు 8 లో



# ఆనందారణ్యం..!

# ఆధ్యాత్మికం బ్లాక్ బెర్రీ...!



మొదటి పేజీ తరువాయి..

ఉండే విధంగా ఏర్పాట్లు చేశారు.తాడ్వాయి బ్లాక్ బెర్రీ ఫారెస్ట్ లో 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. కాస్త రిలీఫ్ అయ్యేందుకు సహా ఎక్కడికైనా వెళ్లి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు ఇందుకోసం ఆర్థికంగా ఉన్నవారైతే విదేశాలకు పక్క రాష్ట్రాలకు వెళ్తుంటారు. కానీ మధ్యతరగతి ప్రజలు తమ సమీప ప్రాంతాల్లోని పర్యటించేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి వారి కోసమే రాష్ట్ర పర్యటకశాఖ ములుగు జిల్లా తాడ్వాయి మండలం మొండియాలతోగు దగ్గర బ్లాక్ బెర్రీ, ఐలాండ్ను తీర్చిదిద్దుతుంది. టూరిస్టుకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కుటుంబంతో కలిసి ఒక రోజంతా సోలార్ విద్యుత్ తగిన ఏర్పాటు చేశారు. రాత్రిపూట పడుకోవడానికి ఇసుకదిన్నెల్లో అత్యధిక గుడారాల నిర్మించి సౌకర్యవంతంగా ఉండేందుకు బెడ్లను కూడా ఏర్పాటు చేశారు. ఇద్దరికీ ఉండడానికి వీలుగా రెండు ఐదు ముగ్గురి కోసం 20 నలుగురు కుటుంబ సభ్యులకు గుడారాలు నిర్మించారు. దీంతోపాటు ఉదయం అడవి అందాల చూసేందుకు వీలుగా మంచెను కూడా సిద్ధం చేశారు. హైలాండ్ లో మొత్తం కలర్ ఫుల్ లైట్లను ఏర్పాటు చేయడమే కాకుండా చుట్టూర కర్రలతో రక్షణ కూడా నిర్మించారు. రాత్రివేళ అడవి జంతువుల లోపలికి రాకుండా ఏర్పాటు చేశారు. బ్లాక్ బెర్రీ హైలాండ్లో స్టే చేసేందుకు వచ్చేవారు కోసం ఆడుకోవడానికి వీలుగా వాలీబాల్, షటిల్ కోర్టులు నిర్మించారు. విదేశాల్లో సముద్రం పక్కన బీచ్ వాలీబాల్ ఆడే అనుభూతి పొందేలా స్థానికంగా వాగు పక్కన ఇసుక పై కోర్టు ఏర్పాటు దీంతోపాటు కబడ్డీ,కోకో వంటి ఆటల కోసం సైతం కోర్టులు సిద్ధం చేశారు.అలాగే రాత్రి టైంలో చలి కోసుకోవడానికి వీలుగా క్యాంపైర్ ను ఏర్పాటు చేశారు. సెల్ఫీల కోసం ప్రత్యేకంగా జ్యువలరీ సిద్ధం చేశారు.

## హైఫై రెస్టారెంట్..

హైలాండ్లో ఆధునితనమైన టెక్నాలజీ నూతన రెస్టారెంట్ రెస్టారెంట్లో ఆంధ్ర తెలంగాణ వంటకాలతో పాటు పర్యాటకులో కోరుకునే ప్రతి వంటకాన్ని రెడీ చేసేందుకు ప్రత్యేక సిబ్బంది నియమించారు. మధ్య భోజనం చేసేలా ఒకేసారి 100 మంది పైగా డిన్నర్ చేసేలా టేబుల్స్ వేశారు.

## ఎలా చేరుకోవాలి..

హైదరాబాద్ నుంచి వచ్చేవారు హైదరాబాద్ భూపాలపట్నం నేషనల్ హైవే 163 మీదుగా ప్రయాణిస్తూ ఐలాండ్ ను చేరుకోవచ్చు ములుగు జిల్లా కేంద్రం నుంచి 40 కిలోమీటర్ల దూరంలో హైవేను అనుకునే ఈ ఐలాండ్ ఉంటుంది. మెయిన్ రోడ్డు నుంచి దీవి అడివిలోకి కిలోమీటర్ నర దూరం వెళ్లాల్సి ఉంటుంది.ట్రైన్ లో వచ్చేవాళ్లు వరంగల్ లేదా కాజీపేటలో దిగి ఆర్టీసీ బస్సుల్లో ఐలాండ్ కు చేరుకోవచ్చు వరంగల్ నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.ఏపీ నుంచి వచ్చేవాళ్ళు భద్రాచలం ఏటూరు నాగారం తాడ్వాయి మీదుగా మొండియాలా తోగు చేరుకోవచ్చు.

## ప్రత్యేక వెబ్సైట్ యాప్



బ్లాక్ బెర్రీ, ఐలాండ్ లో బస చేయాలని ఆసక్తి చూపే వారి కోసం ప్రత్యేక వెబ్సైటు యాప్ రిలీజ్ చేస్తామని పర్యాటకశాఖ అధికారులు చెబుతున్నారు. హైలాండ్ ప్రారంభమైన తర్వాత ఈ యాప్ అందుబాటులోకి రానుంది.

## ఐలాండ్ త్వరలోనే ప్రారంభిస్తాం...

పర్యాటకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో ఐలాండ్ ను సిద్ధం చేస్తున్న ములుగు జిల్లాలో ఇప్పటికే లక్నవరం, రామప్ప బోగత జలపాతం మేడారం జాతర, మల్లూరు లక్ష్మి నరసింహ స్వామి వంటి పర్యటక ప్రాంతాలు ఉన్నాయి. ములుగు జిల్లాలను టూరిజం హబ్ గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం బ్లాక్బెర్రీ ఐలాండ్ ను చూస్తే అమెజాన్ అడవులు తిరిగిన అనుభూతి కలుగుతుంది. ఈ ఐలాండ్ త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు2



# ఇదో కొత్త రకం దోపిడి

### రైతు పేరు తో మోసం

### బంధువులు ఆస్పత్రిలో ఉన్నారని డబ్బులు

### కొట్టించుకున్న వైనం

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు

గణపురం రూరల్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: ఓ రైతు పేరు చెప్పి తమ బంధువులు ఆసుపత్రిలో ఉన్నరని ఫోన్ చేసి తమ ఫోన్ పే నెంబర్ కు డబ్బులు కొట్టించుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే గణపురం మండల కేంద్రానికి చెందిన వొల్లాల రాంబాబు గౌడ్ ఫర్టిలైజర్ షాప్ నడుపుతుంటాడు. అతనికి మండలంలోని వివిధ గ్రామాల రైతులతో పరిచయాలు ఉంటాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన రైతు పల్లె కిరణ్ పేరుతో ఫర్టిలైజర్ యజమాని రాంబాబుకు ఫోన్ వస్తుంది ఈ ఫోన్ లో తమ బంధువులు ఆస్పత్రిలో ఉన్నారని వారికి డబ్బులు అవసరం ఉన్నాయని చెప్పి ఫోన్ పెట్టేస్తాడు. దీంతో అనుమానం వచ్చి రాంబాబు మళ్లీ కిరణ్ కి ఫోన్ చేసి నువ్వు ఫోన్ చేసిన నెంబర్ నీది కాదు కదా అని అడగడంతో నా నెంబర్ రీఛార్జ్ అయిపోయిందని సదర్ వ్యక్తి దాటవేసి నమ్మించే ప్రయత్నం చేస్తాడు. తర్వాత మళ్లీ రెండు ఫోన్ నెంబర్లను రాంబాబుకి ఇచ్చి రూ.2 వేలు కొట్టమని చెప్పడంతో గాంధీనగర్ రైతు పల్లె కిరణ్ అని నమ్మి ఆ రెండు నెంబర్లకు రాంబాబు రూ.2 వేలు పంపిస్తాడు. తిరిగి అనుమానంతో రాంబాబు మరోసారి పల్లెకిరణ్ కి ఫోన్ చేసి విషయం చెప్పగా తనకు తెలియదని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన రాంబాబు తాను డబ్బులు పంపించిన రెండు సెల్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే వారు స్పందించకపోవడంతో సోమవారం సాయంత్రం ఫర్టిలైజర్ యజమాని రాంబాబు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైబర్ మోసాలను మించిన విధంగా తెలిసిన రైతుల పేరు వాడుకొని ఆసుపత్రిలో ఉన్నామని నమ్మించి మోసం చేశారు. మోసం చేసిన వ్యక్తులు ఇద్దరిదీ కూడా గణపురం మండలం కావడం విశేషం. వీరు గతంలో కూడా కొందరిని ఇదేవిధంగా మోసం చేసినట్లు తెలిసింది. మోసం చేసిన వారి వివరాలు తెలుసుకొని పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెల వారి సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితి గతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన




అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి ఉంటుందని తెలిపారు. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా ఉండాలని, తప్పుడు కేసులు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.సమావేశంలో డిసిపిలు రాజమహేంద్ర నాయక్, రవీందర్, ఏఎస్పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.





## ఇప్పగూడెంలో ముమ్మరంగా సాగుతున్న పారిశుధ్య పనులు

**పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్**



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 27,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం సంతోష్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు.అదే విధంగా గేట్ వాల్వ్ లీకేజీల మరమ్మత్తులతో పాటు పలు వీధుల్లో చెత్తా చెదారం శుభ్రం చేయించడం జరిగిందన్నారు.అదేవిధంగా గుంతలు ఏర్పడ్డ రోడ్లపై మొరం పోయించామన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామప్రజలు తన దృష్టికి తీసుకు రావాలని పంచాయతి కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో కారొబార్ కోడేపాక శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు, వాటర్ మెన్ లింగనబోయిన శ్రీనివాస్, రాజు,అనిల్, సోమయ్య, సాగర్,వేణు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)భారత మాజీ ప్రధాని,దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత మన్మోహన్ సింగ్ అని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) అన్నారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి డివిజన్ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన గొప్ప ఆర్థికవేత్త అని,భారత దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించిన మహానేత అని, కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అనుముల నర్సింహా రెడ్డి, ఎండీ జానీ, ఆకుల మధు, వడ్డే కోటేశ్వర్, తాటికాయలా క్రిష్టం రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత-శ్రీనివాస్, బట్టమేకల భరత్, ఆకారపు రామ-రవి, వసంతాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగరపు రాజేష్ డివిజన్ గ్రామాల అధ్యక్షులు -కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్టిల సమస్యలు పరిష్కరించాలి



**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

ఏటూరు నాగారం, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ టీచర్స్ సమస్యలను పరిష్కరించాలని సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ టీచర్ల సంఘం ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఐటీడీలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం నాడు ఎంజేఎస్ వి. సాంబశివరావు, బీఎస్పీ నాయకులు కుమ్మరి రాంబాబులతో కల్సి ఆయన సమ్మె లో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గం నగేష్ మాట్లాడుతూ నీళ్ల, నిధులు నియామకాలు అందరికీ అందాలని విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజా సంఘాలు , పార్టీలు ప్రజలూ సంఘటితమై అనేక ఉద్యమాలు చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిదన్నారు. కేసీఆర్ బిఆరెస్ ప్రభుత్వంలో కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పిస్తాం అన్న కేసీఆర్ న్యాయం చేయలేదని ఆవేదన చెందారు. గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్టి లు , విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, వైద్య శాఖలో సెకండ్ ఏఎన్ ఎం లుగా ఇంకా వివిధ రంగాల్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని అన్నారు, ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వం ఏర్పడకముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. వీరిని వెంటనే క్రమబద్ధీకరించి, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత , ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యంతో పాటు. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ప్రజాసంఘాలను కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్టి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకంతో అధిక లాభం పొందవచ్చు

**ములుగు జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య**

తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య: పెరటి కోళ్ల పెంపకం తో రైతులు అధిక లాభం పొందచ్చని ములుగు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కొమురయ్య అన్నారు శుక్రవారం మండలంలోని బంజారా ఎల్లాపూర్, నర్సాపూర్ గ్రామంలో పి.వి నరసింహరావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం - పశు పరిశోధన క్షేత్రం, మామునూరు వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక లో భాగంగా ఈ రెండు గ్రామాలకు చెందిన 115 షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 వారాల వయసు గల 2300 పెరటి కోడిపిల్లలు, వాటికి కావలిసిన దాణా తొట్టెలు,నీటి తొట్టెలు అందించారు.మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరసింహులు రాజశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత కోళ్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆఫీసర్ ఇన్ ఛార్జ్ హెడ్ డా. అమరేశ్వరి మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకంను కుటీర పరిశ్రమగా చేసుకుని వాటి నుండి వచ్చే గుడ్లు తినడంతో పోషకాహారా పొందుతూ వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటరినరీ అసిస్టెంట్ రాజు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎండిఆర్టీకి మూడోసారి ఎంపికైన గోరంతల యాదగిరి



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్27, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన మిలియన్ డాలర్ రౌండ్ టేబులు మీటింగ్(ఎండిఆర్టీ)కు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎల్ఐసి బ్రాంచ్ కు చెందిన గోరంతల యాదగిరి వరుసగా మూడోసారి సంవత్సరం ఎంపిక కావడం జరిగింది. ఈసందర్భంగా శుక్రవారం స్టేషన్ ఘనపూర్ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జయమోతి లాల్, జనగామ బ్రాంచ్ ఎసిబి ఎం హరిలాల్ శుక్రవారం యాదగిరిని శాలు వాతో సన్మానించి,పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పిస్తూ మారుమూల గ్రామాలలో కూడా తిరుగుతూ ఎక్కువ మందికి మెరుగైన ఇన్సూరెన్స్ పాలసీలను అందిస్తూ ఎలాంటి స్వార్థపూరితమైన లాభాపేక్ష లేకుండా గ్రామీ ణ ప్రజలకు ఎక్కువ సేవలందిస్తున్న యాదగిరికి ఈ అవకాశం దక్కడం అభినందనీ యమన్నారు. ప్రతి ఒక్కరుఅంకిత భావంతో పని చేస్తే గుర్తింపు అదే వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ ఏబీఎం దుని లాల్, డెవలప్మెంట్ ఆఫీసర్ సదా కోటి, ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.



## ఆర్థిక దార్శనికుడు మన్మోహన్ కు ఘన నివాళి

రేగొండ,డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): ఆర్థిక దార్శనికుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులు అర్పించారు.రేగొండ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ కూడలి వద్ద ఆర్థిక సంస్కరణల మేధావి,మాజీ ప్రధాని డాక్టర్.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని, ఆయన దేశానికి చేసిన ఆర్థిక సంస్కరణలు మరువలేనివని పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య,జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య ,ఉమ్మడి రేగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి దుగ్యాల స్వామి,కోటంచ ఆలయ కమిటీ డైరెక్టర్ కోలేపాక సాంబయ్య,చిలువేరు సాంబయ్య, మైస సంజీవ్,దాట్ల నాగేష్,అన్నారపు వెంకన్న,యువజన కాంగ్రెస్ నాయకులు ఎం కె తరుణ్, సామల సురేందర్,పున్నం ప్రవీణ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఆర్థికవేత్త మాజీ ప్రధాన మంత్రిని కోల్పోవడం ఎంతో విషాదకరం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి

### ఆర్థిక సరళీకరణకు రూపశిల్పి మన్మోహన్ సింగ్

### డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్



నెల్లికుదురుడిసెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య): దేశ ప్రముఖ నాయకుడు మాజీ ప్రధానమంత్రి,ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం చాలా విషాదకరమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోడిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వేరువేరుగా మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనని వాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఆయనచేసినసేవలు ఎనలేనివని,దేశంలోగొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చినఘనత ఆయనకే దక్కిందని అన్నారు. 20042014 మధ్య వరుసగా రెండు పర్యాయాలుఅత్యున్నత పదవిని అదిరోహించి, దేశవృద్ధి పథాన్నిమార్చిన, భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూప శిల్పిగాపరిగణించబడ్డ గొప్ప వ్యక్తిమన్మోహన్ సింగ్ అని అన్నారు.కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్,మాజీ జెడ్పిటి సిహెచ్ వెంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులురత్నపురం యాకయ్య,కొప్పు జనార్ధన్,వరిపెల్లి ఉప్పలయ్య, వెన్నం క్రాంతి రెడ్డి,పులి నరసయ్య,బానోతు రమేష్,ఆకుల కొమురయ్య,ఆకుల నాగన్న, మహిళ నాయకురాలుజాన్ పాడ్ మంగమ్మ కార్యకర్తలు, మండల నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం




### ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 27 మేజర్ న్యూస్:సమ సమాజ నిర్మాణమే ధ్యేయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ 100 సంవత్సరాల జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని అరుణ పతాకాన్ని ఎగురవేసి సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా కమ్యూనిస్టులు సిపిఐ పనిచేస్తుందని అన్నారు. ఈ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో పోరాటాలు నిర్వహించారని భూమి కోసం ,భుక్తి కోసం ,వెట్టి చాకిరి విముక్తి కోసం ,సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు దక్కే విధంగా చేసిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ వార్డు కౌన్సిలర్ నూకల భూలక్ష్మి, సిపిఐ జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, నూకల చంద్ర మొగిలి, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి




రామచందర్,లోకిని రమేష్,గోనెల తిరుపతి,పీక రవి,యాకూబ్ పాషా, గోలిలావణ్య,స్వరూప,సంధ్య,స్వప్న, రజిత 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట.డిసెంబర్27(మేజర్ న్యూస్ సూర్య); భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని,ఒక ఆర్థిక వేత్తను కోల్పోయిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్ అని అన్నారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాదరహితుడగా పేరు పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందన్నారు.కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని, సోనియా గాంధీకి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,కాంగ్రెస్ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకిరకంటి మోహన్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, వరుణ్ గౌడ్,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతిని ధులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల, డివిజన్ స్థాయి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ జీవితం ఎందరికో ఆదర్శం

## కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని నిరూపించిన గొప్ప మహనీయుడు

## బస్టాండ్ కూడలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



కమలాపూర్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అలవోకగా అధిరోహించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని కమలాపూర్ మండల కాంగ్రెస్ నేతలు కొనియాడారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవీందర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవితం ఎంతోమందికి ఆదర్శమని తెలిపారు. పేద కుటుంబంలో జన్మించిన మన్మోహన్ సింగ్ చదువుతో ప్రపంచ దేశాలే ఆయన వైపు చూసేలా ఎదిగారన్నారు. భారతదేశానికి 14వ ప్రధానమంత్రిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా గుర్తింపు పొందారన్నారు. పీవీ నరసింహారావు కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ కీలకపాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మన్మోహన్ సింగ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరొందారని ఎవ్వరినీ ఒక్క దూషణ కూడా చేయలేదని అందుకే అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్, మాజీ సర్పంచులు మాట్ల



రవీందర్, కెత్తే రవి, గోలి రాజీ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిన్నెర కృష్ణమూర్తి,జనగాని శివ కృష్ణ గౌడ్,తిరుపతి,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పైస శరత్,సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, మౌటం కుమారస్వామి,కొండ తిరుపతి,రాజు, పరశురాములు గౌడ్, వెంగళ విజయ్, మౌటం రాజు,రాజేష్, వెంగళ శ్రీనివాస్,పుల్ల మహేందర్, గంధసిరి బిక్షపతి, శనిగరపు రమేష్, మాట్ల రాజేష్,శనిగరపు దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక వ్యవస్థ ఆధునిక నిర్మాత మన్మోహన్

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

శాయంపేట, డిసెంబర్ 27, ( సూర్య న్యూస్) : భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక నిర్మాతగా పేరొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కోడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సౌమ్యత, వినయానికి ప్రతీక అయిన మన్మోహన్ దేశ రాజకీయాలకు మార్గ దర్శకుడని అభిప్రాయ పడ్డారు. ఆర్ బీఐ గవర్నర్ గా, ఆర్థికమంత్రి గా , ప్రధానమంత్రి గా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిజాయితీ అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, వలి హైదర్, మారపల్లి కట్టయ్య, మారపల్లి రాజేందర్, వరదరాజు, భాసని మార్కండేయ, మాడిశెట్టి చిరంజీవి, దామరకొండ కొమరయ్య, వలపదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండలంలో పులి ఆనవాలు

### నిర్ధారించిన రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్

### భయాందోళనలో గ్రామస్తులు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### దండోరా వేయించిన ఎస్ఐ గోవర్ధన్



నర్సంపేట,డిసెంబరు 27,మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగుడెం పరిసర గ్రామాల్లోని పంట పొలాల్లో పులి సంచరిస్తున్నట్లు రైతులు తెలిపారు. శుక్రవారం ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు పులి అడుగులను గుర్తించారు. భయాందోళనకు గురైన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న నర్సంపేట రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ పంట పొలాల్లో ఉన్న అడుగులను పరిశీలించి అవి పులి అడుగులే అని నిర్ధారించారు. పులి సంచారం నిజమే అని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించడంతో స్థానిక ఎస్సై గోవర్ధన్ రుద్రగూడెం గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వ్యవసాయ పనులు త్వరగా ముగించుకొని చీకటి పడక ముందే ఇళ్లకు చేరుకోవాలని గ్రామాల్లో దండోరా వేయించారు.

## జడల రమేష్ కుటుంబానికి

## కమలాపూర్ పద్మశాలి సంఘం ఆర్థిక సాయం

### అండగా నిలిచిన పద్మశాలి సంఘం



కమలాపూర్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పద్మశాలి నిరుపేద కుటుంబానికి చెందిన జడల రమేష్(49) తీవ్ర అనారోగ్యానికి గురై ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి కమలాపూర్ పద్మశాలి సంఘం అండగా నిలిచి ఆర్థిక సాయంతో ఆదుకుంది. 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రోజున కుటుంబ సభ్యులకు అందజేసి చేయూతనిచ్చింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కమలాపూర్ సంఘం సభ్యులు పోరండ్ల రమేష్, మెండు రమేష్, వావిలాల మురళి,చేనుమల్ల శ్రీకాంత్, నరసింహస్వామి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలకు తక్షణమే శిక్షణ అందించాలి



శాయంపేట, డిసెంబర్ 27, ( సూర్య న్యూస్) : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రాత్రింబవళ్లు వైద్య సేవలను అందిస్తున్న ఆర్ఎంపీలకు తక్షణమే శిక్షణ అందించాలని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కర్రు సంపత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు శక్తికి మించిన వైద్యం చేయకూడదని సూచించారు. కొందరు డాక్టర్ల పేర్లు పెట్టుకుని క్లినిక్ లని బోర్డులను పెట్టుకుని వైద్యం చేస్తున్నారన్నారు. అలాంటివారు బోర్డులను తొలగించి ప్రథమ చికిత్స పేరుతోనే బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఆర్ఎంపీల క్లినిక్ లపై ఐఎంఏ, నేషనల్ కౌన్సిల్ సభ్యుల పేరుతో దాడులు నిర్వహిస్తూ మా పొట్ట పొట్ట వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం శివుడు, పైడిపాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆగస్టిన్, కోశాధికారి కడివెండి రమేష్, కరిమిళ్ళ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి శీను, సీనియర్ వైద్యులు హింగే భాస్కర్, రమేష్, అక్రమ్, రంగు శ్రీధర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 2నిమిషాలు మౌనం పాటించారు. చరిత్రలో స్థానాన్ని కలిగినటువంటి వ్యక్తి, నీతి నిజాయితి పరుడు, వివాద రహితుడు అజాతశత్రువు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అన్నారు. దేశ ప్రగతిని గాడిలో పెట్టినటువంటి వ్యక్తి మన్మోహన్ సింగ్ పిఏసిఎస్ చిడెం మోహన్ రావు అన్నారు. 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాలు విశాల భారత దేశానికి ప్రధానిగా చేశారని, ఏ ఒక్కరు కూడా వేలు ఎత్తిచూపని వ్యక్తిత్వం ఆయనదని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసే విధంగా మన్మోహన్ సింగ్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి చూపారని అన్నారు. మన్మోహన్ సింగ్ మరణం పార్టీకే కాకుండా దేశానికి లోటు అని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ములుగులో మాజీ ప్రధాని మన్మోహన్ కు ఘన నివాళులు



ములుగు రూరల్, డిసెంబర్ 27 ( మేజర్ న్యూస్ సూర్య) : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త అని, ఆయన తీసుకువచ్చిన సంస్కరణలో పేదలకు ఎంతో ఉపయోపడ్డాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. ఆయన ఢిల్లీలో అనారోగ్యంతో మృతిచెందగా ములుగులోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని పీవీ హయాంలో ఆర్థిక వేత్తగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కుతుందన్నారు. పదేళ్లపాటు ప్రధానిగా కొనసాగిన ఆయన పలువురు రాజకీయవేత్తలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కాటారం మండలంలో దారుణ హత్య

## భూ తగాదాలకు ఒకరు బలి

కాటారం, డిసెంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: భూ తగాదాల కారణంగా ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెం కు చెందిన డోంగిరి బుచ్చయ్య (55) అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన సోదారి లింగయ్య అనే వ్యక్తి కుటుంబంతో గత కొన్ని ఏండ్లుగా భూవివాదం చెదరేగుతుంది. రెండు కుటుంబాల మధ్య ఉన్న భూ వివాదంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా. మరో మహిళ కు తీవ్ర గాయాలయ్యాయి సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఇప్పల గూడెం కు చెందిన డోంగిరి బుచ్చయ్య శుక్రవారం ఉదయం వివాదంగా ఉన్న సోదారి లింగయ్య భూమి దగ్గరికి వెళ్లారు. లింగయ్య, భార్య పద్మ , బుచ్చయ్య మొదట ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో బుచ్చయ్య ఆవేశం తో లింగయ్య భార్య పద్మను పారతో కొట్టడంతో లింగయ్య భార్య పద్మ తీవ్ర గాయాలపాలయింది. ఈ విషయాన్ని సోదారి లింగయ్య తన కుమారుడు సోదారి పవన్ కు చెప్పారు. తల్లి గాయపడిన విషయా న్ని తెలుసుకున్న పవన్ ఆవేశంతో ఇంటికి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో కాటారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని పశువుల ఆసుపత్రి ముందు దొంగిరి బుచ్చయ్య కనబడ్డాడు. వెంటనే పవన్ అక్కడే ఉన్న కర్ర తీసుకుని బుచ్చయ్య తలపై కొట్టగా కింద పడి అక్కడికక్కడే మరణిం చాడు. రెండు కుటుంబాలు సాగు చేసుకుంటున్న భూమికి ఎవరికి భూమిపై తగిన రికార్డులు లేవని తెలిసింది. గతంలో కుడా



ఈ రెండు కుటుంబాలు ఘర్షణ పడగా కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రావు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు బయలుదేరిన జిల్లా విద్యార్థులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 27 మేజర్ న్యూస్: సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన సాఫ్ట్ బాల్, సైక్లింగ్ క్రీడాకారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినఆర్టీసీ బస్సులో బయలుదేరి వెళ్లారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా మెదక్ లో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి 40 మంది క్రీడాకారులు కోచ్, మేనేజర్లు, అదేవిధంగా హైదరాబాద్ లోని మహేశ్వరం రోడ్డులో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడా పోటీలకు జిల్లా నుంచి 40 మంది క్రీడాకారులు బయలు దేరి వెళ్లారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల షెడ్యూల్ ప్రకారం జిల్లా నుండి ప్రతి క్రీడకు క్రీడాకారులను పంపించడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు.



# పేదల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ

**- జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్**

**- జీవంతరావుపల్లిలో ఫ్రీ మెడికల్ క్యాంప్ ప్రారంభం**

ములుగు రూరల్, డిసెంబర్27 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్రంలో పేదలకు మెరుగైన ఆరోగ్యం అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. శుక్రవారం ములుగు మండలం జీవంత రావుపల్లిలో యూఎస్టీ, నిర్మాణ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ





స్పెషాలిటీ హాస్పటల్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రవిచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో జీవంతరావుపల్లి, జగ్గన్నగూడెం గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని, ఉచిత పరీక్షల అనంతరం తగిన మందులు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంగోత్ వంవీ క్రష్ణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతి కార్యదర్శి మాకొద్దు

ఇందిరమ్మ కమిటీతో సంబంధం లేదు

నేను రాస్తేనే ఇందిరమ్మ ఇల్లు వస్తుంది

అక్కపల్లిగూడెం పంచాయతి కార్యదర్శి నిర్వాకం

ఆందోళన చెందుతున్న గ్రామస్తులు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినాష్ సర్వే సరిగా చేయకుండా తన ఇష్టారీతిగా తనకు నచ్చిన వాళ్ళ పేర్లు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులని రాస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి మేడిద భూపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు.అందులో ఎంపిక పారదర్శకంగా ఉండాలనే ఆలోచనతో ఇందిరమ్మ కమిటీలు వేయడం జరిగింది.కానీ తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి మాత్రం ఇందిరమ్మ కమిటీతో సంబంధం లేకుండాకనీసం వారి సలహాలు సూచనలు తీసుకోకుండా అర్హత ఉన్నవారిని పక్కనపెట్టి తనకు నచ్చిన వాళ్ళ ఇంటికి వెళ్లి సర్వే చేసి వారిని మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.అసలు ఇల్లు లేని వారుతమ ఇంటికి వచ్చి ప్లాట్ ఫోటో తీయాలని అడిగితే వారిని నీకు ఇల్లు కట్టుకునే స్థోమత లేదని కించ పరుస్తున్నాడన్నారు.ఇదేమని అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని వారితో దురుసుగా మాట్లాడుతున్నాడని అన్నారు. అదేవిధంగా గ్రామంలో మరుగుదొడ్లు కట్టుకున్న లబ్దిదారుల ఫోటోలు పలుమార్లు తీశాడు కానీ ఇంతవరకు బిల్లులు రాలేదన్నారు.అలాగే ఉపాధి హామీ పనులకు వెళ్లినవారి పని రోజులు తగ్గించి ఉపాధి పనికి రానివాళ్ళను వచ్చినట్లు రాయడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామస్తులు ఇదే పంచాయతి కార్యదర్శి పని తీరుపై పలుమార్లు పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇతనిని సస్పెండ్ చేసి తమ గ్రామానికి వేరే పంచాయతి కార్యదర్శిని నియమించాలని భూపాల్ రెడ్డితో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమావేశంలో యార మల్లారెడ్డి,కూస వెంకట్ రెడ్డి,బొమ్మగళ్ల కొమురయ్య,కలమ్మ,యార ఎల్లయ్య,చెన్నోజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య

మంగపేట,డిసెంబర్27, సూర్య(మేజర్ న్యూస్): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అన్నారు. శుక్రవారం కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్ అని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పచ్చ శేషగిరి రావు, చింత పున్నారావు, సాంబ రెడ్డి, ములుగు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, శ్యామ్ లాల్, గాజర్ల రాజు, నిమ్మల రాంబాబు, రవి, శ్రీనివాస్, శశి, గౌతమ్ నాయుడు,గోపాల్ రావు, తోట అశోక్, మహిళా నాయకురాళ్లు ఎస్కె పర్వీన్, చంద్రావతి, పోలసాని సరళ రాణి,రేణుక, వైష్ణవి, పద్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో టోర్నమెంట్ లో మ్యాట్ ఏర్పాటుకు

# జంగా రాఘవరెడ్డి సహాయం

### ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో నిర్వాహకులకు

### రూ.10 లక్షల చెక్ అందజేసిన జంగా

గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)వచ్చే నెల 8వ తేది నుంచి 11వ తేది వరకు గీసుగొండ హైస్కూల్ లో జరుగనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకై, కొత్త మ్యాట్ కొనడానికి 10 లక్షల రూపాయల చెక్కును తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మన్ ,తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ తోట శ్యాంప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మానుపాటి రమణ, సీనియర్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు కు అందించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ కు మ్యాట్ కొనడానికి 10 లక్షల రూపాయల చెక్కు అందించిన జంగా రాఘవ రెడ్డికి ఖో ఖో అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ నాయకులు దాసరి శ్రీనివాస్ సోదరి శ్రీ విద్య – రాజేష్ వివాహ రిసెప్షన్ వేడుకలో శుక్రవారం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మండల ఎన్నికల ఇంచార్జీ గుడిపూడి గోపాల్ రావు లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపి జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,తాల్లపల్లి సంతోష్ గౌడ్, ఏలమంచి శ్రీనివాస్ రెడ్డి, కాశీనాథా, లక్ష్మీనారాయణ, సుధాకర్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు

### డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి

### కోట గుళ్ళలో స్వామివారికి ప్రత్యేక పూజలు





గణపురం, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరకాల లలితా నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్ దీపా రేఖ దంపతులు అన్నారు. శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని వారు కుటుంబ సభ్యులతో కలిసి గణపేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ దంపతులు మొదట భవానీ మాతకు పట్టు వస్త్రాలను సమర్పించారు.



అనంతరం గణపతి, నందీశ్వరునికి గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.







# పోరు కన్నా.. ఊరు మిన్న

## మన ఊరికి తిరిగి రండి

## అజ్ఞాత మావోయిస్టులకు ఎస్పీ శబరిష్ పిలుపు

ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 27 (మేజర్ న్యూస్): పోరుబాట కన్నా కన్నతల్లి పుట్టిన ఊరు ఎంతో గొప్పదని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ రెడ్డి యొక్క ఉత్తర్వుల మేరకు పోరు కన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి' అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ తెలంగాణా సిపిఐ మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటీ కార్యదర్శిగా పనిచేయుచున్న తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంకి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ యొక్క తల్లి అయినా బడే బతుకమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యుడుగా, భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శిగా పనిచేయుచున్న గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామంకి చెందిన కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ యొక్క భార్య అయినా సుజాతని కలిసి వారి ద్వారా తమ కుటుంబ సభ్యులను తిరిగి జనజీవన స్రవంతిలోకి రావాలని, వారి కుటుంబంతో కలిసి ప్రశాంతంగా జీవించాలి ములుగు ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ భార్య అయినా సుజాత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్తుతులలో పార్టీ కి ఆదరణ తగ్గుతున్న క్రమంలో ఇప్పటికిన పార్టీని వదిలి సరెండర్ అయ్యి మిగిలిన జీవితాన్ని నాతో, నా కుటుంబంతో గడపాలని కోరుకుంటున్నాను తెలిపారు. బడే చొక్కారావ్ తల్లి బడే బతుకమ్మ మాట్లాడుతూ నా ఆరోగ్యం బాగా వుండడం లేదు, వుండడానికి ఇల్లు కూడా లేదు, నన్ను చూసుకోవడానికి ఎవరు లేరు, నిన్ను చూడాలని



వుంది... సర్ చెప్పినట్టు వచ్చి సరెండర్ అయ్యి నాతో జీవించాలని అని బతుకమ్మ తెలిపారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరపున పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఎస్పి మావోయిస్టు కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, పస్రా సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సు శ్రీకాంత్ రెడ్డి, పస్రా ఎసై కమలాకర్ లు పాల్గొన్నారు.



## నల్లబెల్లి మండలంలో

# పులి సంచారం..?

## భయాందోళనలో ప్రజలు

నర్సంపేట,డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగుడెం నుండి కొండాపురం వెళ్లే పరిసరాల్లో పులి సంచారం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో పరిసర గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అడుగు ముద్రలను సైతం గుర్తించడంతో మండలంలో చర్చ జరుగుతోంది. పులి సంచారానికి సంబంధించి భిన్న వాదనలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ శాఖ అధికారులు విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని మండల,గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: దేశంలో కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ శతవసంతాల సందర్భంగా స్థానిక వెయ్యి స్థంబాల దేవాలయం నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ పెట్రోల్ పంపు వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో సిపిఐ నాయకులు,కార్యకర్తలు ఎర్రజెండాలతొ సిపిఐ జిందాబాద్ మార్క్సిజం,లెనినిజం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినా దాలు చేశారు.అనంతరం జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర కలిగిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. అలాంటి సిపిఐ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలబడాల్సిన అవసరం ఉందని, అందుకు కమ్యూనిస్టులు పునరేకీకరణ కావాలన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని, అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. అందులో అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడుస్తామని చెప్పారు. ఓట్లు, సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది, పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, నాయకులు జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, యేష బోయిన శ్రీనివాస్ , మాలోతు శంకర్, బత్తిని సదానందం, కామెర వెంకటరమణ, గడ్డం రాజనర్సు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, గుంటి రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక సంస్కరణల దీశాలి మన్మోహన్ సింగ్



### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల డిసెంబర్ 27 మేజర్ న్యూ సూర్య : భారతదేశ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు హాయంలో దేశంలో సంభవించిన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడం కోసం ఆర్థిక సంస్కరణలు చేసిన దీశాలి అని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి,భారత ఆర్థిక వ్యవస్థకు కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. టేకుమట్ల మండల కేంద్రములో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా శుక్రవారం శ్రద్ధాంజలి ఘటించారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణవార్త దిగ్భ్రాంతి గురిచేసిం దని వారి ఆత్మ కు శాంతి కలగాలని కాంగ్రెస్ నాయకులు ఆ దేవుడ్ని వేడుకున్నారు. 1991 లో భారతదేశ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలు ఆయన నెత్రుత్వానా రావడం వలనే నేడు దేశ ఆర్థిక పరిస్థితి నిలకడగా ముందుకు సాగింది అని ఆయన అన్నారు.2004 లో భారతదేశ ప్రధానమంత్రిగా ఉపాధి హామీ పథకం. సమాచార హక్కు చట్టం. విద్య హక్కు చట్టం. తీసుకు రావడంతోపాటు 2008 లో అగ్ర రాజ్యాలు ఆర్థిక సంక్షోభాలు ఎదురుకున్న సందర్భంలో తన దూర దృష్టి ఆర్థిక సంస్కరణ లతో దేశాన్ని ముందు కు నడిపిన దీశాలి మన్మోహన్ సింగ్ అని ఆయన కొనియాడారు . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కీ వారీ సేవలు అజరామరం గా చరిత్ర పుటల్లో ఉంటారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వీరేశం.మండల ప్రధాన కార్యదర్షులు బండి రవీందర్.పొన్నం సాంబయ్య. మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్.ఎలబోయిన రాజేందర్. గొల్లపల్లి వెంకటేశ్వర్లు.గోనపల్లి సంపత్.బోనగిరి తిరుపతి.దాసరి కుమారస్వామి. గుర్రపు దయాకర్.యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నూనేటి రమేష్.యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్గూరి అనిల్.కాంగ్రెస్ యూత్ మండల నాయకులు బోండ్ల మహేష్,పేసరు విఘ్నేష్.బీనవేణి శ్రీను, మేర మొండయ్య తదితరులు పాల్గొన్నారు.





## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన అన్నెపు అశోక్

జఫర్ గడ్, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా మంజూరు అయిన 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ భర్త అన్నెపు అశోక్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పునుతలా ఉప్పలయ్య ఇంటి నుండి నక్క నరసయ్య ఇంటి వరకు రోడ్డు నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ చిట్టీమల్ల కృష్ణ మూర్తి మాజీ ఎంపీటీసీ చిలివేరి శివయ్యగ్రామ శాఖ అధ్యక్షుడు రాపర్తి చంద్రయ్య గద్ద కొమురయ్య నక్క అజయ్ దిడ్డి రాజహంస తాపీదారులు పాల్గొన్నారు

## మనోవేదనతో పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)భార్య విడాకులు ఇచ్చి వెళ్లిపోవడంతో మనోవేదనకు గురై పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వంచనగిరి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి సోదరి పద్మ తెలిపిన వివరాల ప్రకారం భాషనపల్లి శ్రీనివాస్ వయసు(48 సం) గత 15 సంవత్సరాల క్రితం దీక్షకుంట్ల గ్రామానికి చెందిన ఓరంగంటి మంజులతో వివాహం జరిగింది.వివాహం జరిగి ఎనిమిది సంవత్సరాలు అయినా సంతానం కాకపోవడంతో గత ఏడు నెలల క్రితం అతని భార్య పెద్ద మనుషుల సమక్షంలో పిల్లలు కావట్లేదని అప్పటినుండి మనోవేదనతో త్రాగుడుకు బానిసై 26వ తేదీన 10 గంటల సమయంలో అతని నోటి నుండి నురగ వస్తుండగా కుటుంబ సభ్యులు అడగగా మద్యం మత్తులో పురుగుల మందు తాగినట్లు తెలిపారు.ఆమె చెల్లెలి కుమారుడు మునుకుంట్ల అజయ్ 108 వాహనంలో ఎంజీఎం హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11.గంటలకు చనిపోయినట్లు మృతుడి సోదరి భాషనపెల్లి పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) : తెలంగాణ ప్రజల ఎన్నో దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ను నెరవేర్చింది మన్మోహన్ సింగ్ అని పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి సరికొత్త దిశ,దశ చూపిన ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు చీరస్మరణీయమైనవని కొనియాడారు.. ప్రపంచంలోని గొప్ప ఛాంపియన్స్ లో మన్మోహన్ ఒకరని అన్నారు.

యూఎస్, ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని,భారత్ వేగంగా అభివృద్ధి చెందటానికి ఆయన ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రజలకు ఎల్లవేళలా గుర్తుండిపోతాయని,కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్ వంటి అనేక ముఖ్యమైన పదవులు ఆయన నిర్వహించారని పేర్కొన్నారు.అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ప్రజల ఎన్నో దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ను నెరవేర్చింది మన్మోహన్ సింగేనని,నాడు ప్రధానిగా ఉన్న ఆయన ఎంతో రాజనీతితో వ్యవహరించి విభజనకు అనుకూల నేతలతో ఎన్నో చర్చలు చేసి సామరస్యంగా విభజన చేయడానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్,గీసుగొండ మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత,మాజీ దౌడు భరత్,వీరన్న,సమన్వయ కమిటీ సభ్యులు పత్తిపాక రవీందర్,దూల వెంకటేశ్వర్లు,విశ్వనాదపురం మాజీ సర్పంచ్ జాన్ను రమేష్, మంద రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు రవికుమార్, రమేష్,నాగరాజు,ఈర్ల ప్రవీణ్,కందికొండ రాజు,పూనమల్ల అనిల్,రాజేష్, కొల సునీల్, ప్రవీణ్ ,రాజలింగం, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వినతి పత్రం

## భారత పౌరసత్వం రద్దు చేసి శాశ్వత అనర్హత వేటు వెయ్యాలని డిమాండ్

### ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



రేగొండ,డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని అమిత్ షా పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మైస సంజీవ ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మల్లయ్య,దూడపాక నరేష్ లు మాట్లాడుతూ.... భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసి భారత రాజ్యాంగం ద్వారా కుల మతాలకు అతీతంగా అందరికి సమాన హక్కులు, రిజర్వేషన్లు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. ఆ మహనీయున్ని పార్లమెంట్ లో హేళనగా మాట్లాడి దేశంలోని ప్రజల మనోభావాలు దెబ్బతినేలా చేసిన అమిత్ షా పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా కేంద్ర మంత్రి పదవిలో ఉండి సిగ్గు లేకుండా మాట్లాడిన అమిత్ షా పై కేంద్ర ప్రభుత్వం మంత్రి పదవి నుంచి తొలగించి,బిజెపి పార్టీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసి, తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో,రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పదవులు చేపట్టారు కానీ దేవుళ్ళను స్మరిస్తే కాదని వారు అన్నారు. భారత రాష్ట్రపతి వెంటనే హోంశాఖ మంత్రి అమిత్ షా ను పదవి నుంచి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని , భారత పౌరసత్వం రద్దు చేసి శాశ్వతంగా పార్లమెంట్ కు దూరం చెయ్యాలని, పోలీసులను ఆదేశించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,న్యాయాన్ని కాపాడాలని కోరారు. లేని పక్షంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నోముల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం

## -మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి

రాయపర్తి,డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): మాజీ ప్రధాని, ఆర్థిక రంగ పితామహుడు మన్మోహన్ సింగ్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం అని ఆయన మృతి విషాదకరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ప్రధానుల్లో ఒక్కరని అన్నారు.ఆయన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోతి కళ్యాణ్,టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎనగందుల మురళీ, లేతకుల యాదవ రెడ్డి, ఎల్లా రెడ్డి,యాకుబ్ నాయక్, యాకయ్య, రామా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుంటే సహించేది లేదు



రాయపర్తి, డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): బహుజన విప్లవ వీరుడు, బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ ను అడ్డుకోవడం గౌడ సంఘాన్ని అడ్డుకోవడమేనని, గౌడన్నల మనోభావాలు దెబ్బతీయడమేనని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షుడు పటాపురం ఏకాంతం అన్నారు.శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మైలారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ అడ్డుకోవడం సరికాదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా విగ్రహ ఏర్పాటును చేసుకుంటే కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం గౌడ కులస్తుల మధ్య చిచ్చులు పెడుతున్నారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఒక గౌడ కులస్తులే కాదని బహుజనులు అందరూ ఆరాధ్య దైవం గా భావిస్తారని అన్నారు.విగ్రహ ఏర్పాటు ను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజుకుంటుందని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గౌడ కులస్తులందరూ ఏకమైతే తట్టుకోలేరని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర ను భావితరాలకు తెలిపాలని అన్నారు.గ్రామ గ్రామాన పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు.రాజకీయాలకు అతీతంగా విగ్రహ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రమేష్ గౌడ్, రాజు గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్,రాంబాబు గౌడ్,సంతోష్ గౌడ్,సంపత్ గౌడ్,వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కు లీగల్ సెల్ నివాళి




వరంగల్ లీగల్ డిసెంబర్ 27 :మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హన్మకొండ బార్ అసోసియేషన్ హాల్లో కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రచార ప్రతినిధి వేముల రమేష్ కన్వీనర్ కందుకూరు రాజేనీకాంత్,సీనియర్ న్యాయవాది అయిత ప్రసాద్, డేవిడ్ రాజుకుమార్, ఈర మహేందర్, మంద సుభాష్,సూరయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘననివాళులర్పించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్27,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జనగామలో చేపట్టిన దీక్షలో భాగంగా స్టేషన్ ఘనపూర్ సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం స్టేషన్ ఘనపూర్ మండల బాధ్యులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను తనదైన శైలిలో పటిష్ట పరుస్తూ ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దిన ఆర్థిక నిపుణుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. మౌనంగానే ఎదగాలని ఆడంబరాలకు దూరంగా ఉంటూ నిత్య విద్యార్థిగా కొత్త కొత్త సంస్కరణలు తీసుకొని వాటి ఆచరణ కు అహర్నిశలు కృషి చేసి దేశానికే కాకుండా ప్రపంచానికి సైతం మార్గదర్శిగా నిలిచారని అపరమేధావి అన్నారు. 2004 నుండి 2014 వరకు ప్రధాని గా ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, చాకచక్యతతో భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటమే కాకుండా ప్రపంచ స్థాయిలో విస్తరింప చేసిన దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడు,ఆయన అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరిందని, సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకు గత 16 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నామని తెలిపారు. గత 18 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనములతో,ఇక నైనా రెగ్యులర్ కాద అనే ఆశతో ఎదురు చూస్తున్నమని, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప తమ బ్రతుకులు మారడం లేదని బాధను వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో అప్పటి పీసీసీ చైర్మన్ హోదాలో విచ్చేసి మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీకు సరైన న్యాయం చేసి మిమ్ములను రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకుని తమకు న్యాయం




చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలని,ఈ నెల 30న నిర్వహించే క్యాబినెట్ మీటింగ్ లో తమకు సరైన న్యాయం చేసేలా ప్రకటన చేయాలని,అలాగే తమని రెగ్యులర్ చేసే వరకు టెంట్ దీక్ష విరమించే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూర్ రమేష్, కార్యదర్శి దయాకర్, కోశాధికారి రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తాటికొండ రమేష్, ఐలోని రవి, చంద్ర శేఖర్, రమణ కుమార్, శ్రావణ్, విజయ్,దిలీప్,కుమార్, స్వామి, మల్లి కార్జున్ రవీందర్, రాజ్ కుమార్, సునీత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ వ్యక్తి మన్మోహన్ సింగ్



## ఆయన సంస్కరణలు చరిత్రలో నిలిచిపోతాయి

### గణపురం లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

గణపురం డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: దేశం గర్వించదగ్గ వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఆయన సంస్కరణలు చరిత్రలో నిలిచిపోతాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు గణపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మౌనం పాటించారు. అనంతరం మన్మోహన్ సింగ్ జ్ఞాపకాలను, అతడు ప్రవేశపెట్టిన పథకాలను, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓధాకర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక దుర్గయ్య, దూడపాక అఖిల్, యువజన నాయకుడు పెండ్యాల వెంకటేష్, సమీర్, కొయ్యల శంకర్ ,దూడపాక శంకర్, ముప్పిడి శంకర్, బుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మా ఊర్లో మా రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి

### ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి డిమాండ్



తాడ్వాయి డిసెంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : మా ఊర్లో మాదే రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి అనే నినాదంతో మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతం లో ఆదివాసీ ప్రజల విద్య, ఆరోగ్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి కొరకు ఎర్పాటు చేసిన ఐ టీ డీ ఏ కార్యాలయంలో భరత రాజ్యాంగం 5 వ షెడ్యూల్ పారా 5 ను అనుసరించి నియామకాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి అని చట్టం స్పష్టంగా చెపుతుంది,ఈ ప్రాంతం లో జీ ఓ 57 సింగిల్ లైన్ అదిమినిస్ట్రాటన్ అమలు లో ఉంది రూల్ ఆఫ్ రిజర్వేషన్ లోకల్ షెడ్యూల్ ట్రైబల్ కి అనుగుణంగా ఉండాలి అని నిబంధనలు ఉన్నాయి. కానీ ఐటిడిఎ విద్య శాఖ వారు రాజ్యాంగ హక్కులను ఉల్లంఘన చేస్తూ గిరిజన ఆదివాసీ ప్రజలకు అందలసిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు పక్క దారి మళ్ళించడం పట్ల ఆదివాసీ ప్రజలం పూర్తి గా వ్యతిరేకిస్తున్నాను సీ ర్ టీ నోటిఫికేషన్ నియామకాలు జీ ఓ 57 ను అనుసరించి చేయాలీ ఆయన డిమాండ్ చేశారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గీసుగొండ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): మద్యానికి డబ్బులు ఇవ్వలేదని పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడిన ఘటన ఎలుకుర్తి గ్రామంలో జరిగింది. మృతుడి భార్య రమ తెలిపిన వివరాల ప్రకారం ఎలుకుర్తి గ్రామానికి చెందిన గొర్రె యాదగిరి (44 సం) రోజు కూలి పని చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ,బాగా తాగుడుకు బానిసై,తేదీ 16 నవంబర్ రోజున రాత్రి 7 గంటలకు బాగా మద్యం సేవించి వచ్చి మద్యానికి డబ్బులు కావాలని అడగగా అతని భార్య డబ్బులు లేవన్నందుకు మద్యం మత్తులో బయటకు వెళ్లి పురుగుల మందు తాగి వచ్చి ఇంట్లో పడుకున్నాడు.అతని భార్య ఎంతసేపు పిలిచినా లేవకపోవడంతో అనుమానంతో ఆమె పెద్ద కుమారుడు నాగరాజు చూసి నోటి నుండి పురుగుల మందుల వాసన వస్తుందని వెంటనే ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. అప్పటి నుండి చికిత్స పొందుతూ 27వ తేదీన చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారని,మృతుడి భార్య గొర్రె రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళ్ళు



చిట్యాల, డిసెంబర్ 27 మేజర్ న్యూస్: మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ అకాల మృతి పట్ల సంతాపం తెలుపుతూ శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూట్ల తిరుపతి మాట్లాడుతూ ఆర్థిక వేత్తగా, సంస్కరణల సారథిగా పీవీ నర్సింహారావు హయాం లో ఆర్థిక మంత్రి గా, ప్రధాన మంత్రి పదవి చేపట్టాక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పదవుల్లో పని చేసిన ఆయన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారని, ఆయన మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం కొమురయ్య, చిలుకల రాయకొమురు, ఆరెపల్లి మల్లయ్య, అల్లకొండ కుమార్, దొంతి రాంరెడ్డి, అకుల రవీందర్, గుండ రవీందర్, పర్లపల్లి కుమార్, బొట్ల రవి, గుర్రపు అశోక్, అల్లం రాజు, క్యాతం మార్కండేయ, చిలుముల రాజమొగిలి, రాంపీస లింగారావు, ఆకుల ఆదిరెడ్డి, బొంపల్లి కిషన్ రావు, ముద్దన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### - పింఛన్దారులకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి,డిసెంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య):పెన్షన్ దారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో శుక్రవారం ఆసరా పేషన్ దారులకు దుపట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు గ్యారంటీ తో అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి పెంచుతానన్న అన్ని పెన్షన్లు పెంచకపోవడం సిగ్గు చేటని అన్నారు.వృద్ధులకు ఆసరా పెషన్ 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు వచ్చే నెలలోపు ఇవ్వాలనీ లేకుంటే పాలకుర్తి నియోజకవర్గం లో ఆసరా పింఛన్ దారులతో కలిసి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేయవలసి వస్తాదనీ అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, గ్యారేజ్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జనుగు అనిమి రెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, మండల అధ్యక్షుడు ఎండి నయీమ్,ఇలమంచి శ్రీనివాస్ రెడ్డి, చెవ్వు కాశీనాథం,సుధాకర్,వెంకన్న,ఎల్లస్వామి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి




## భారత దేశ ఆర్థిక వెన్నుముకగా నిలిచిన వ్యక్తి మాజీ ప్రధాని

### తక్కళ్ళపెల్లి రవీందర్ రావు డీసీసీ అధికార ప్రతినిధి



నర్సంపేట, డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి మరి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని గుర్తు చేసుకొని నివాళ్లు అర్పించారు తక్కళ్ళపెల్లి రవీందర్ రావువ రంగల్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.దేశ ప్రధానిగా డా. మన్మోహన్ సింగ్ భారత దేశానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు తెచ్చారు అని అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా 2004 మే 22 లో బాధ్యతలు స్వీకరించారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడ గా ఉంది అంటే 1991లో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు తను తీసుకున్న ఆర్థిక సంస్కరణల వల్లనే .తను ఆర్బీఐ గవర్నర్ గా పనిచేసిన అనుభవం, మృదు స్వభావి , పాలనలో దీక్షిత తనను ఉత్తమ ఆర్థికవేత్తగా, ఆర్థిక మంత్రిగా నిలబెట్టాయి.ఇంత అనుభవం కలిగిన ప్రధానమంత్రి ప్రపంచంలోనే లేడంటో అతిశయోక్తిగాదు.పదేళ్ల పాటు దేశాన్ని సుభిక్షంగా పాలించిన ఏకైక ప్రధాని డా.మన్మోహన్ సింగ్ అని తనకు మాజీ ప్రధానికి జోహార్లు అర్పించారు.




## దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా నిలిపారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ(సంగెం)డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండల కేంద్రంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని,దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు.

## నేడు డాక్టర్ సామ్మేల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన

### ఉచిత మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ జి. సామ్మేల్



పరకాల, డిసెంబర్ 27, సూర్య న్యూస్, నేడు పరకాల పట్టణంలోని డాక్టర్ జి. సామ్మేల్ హాస్టిటల్ లో ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆరేపల్లి ఆధ్వర్యంలో క్యాన్సర్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, లివర్ వ్యాధి భాదితుల కొరకు ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినట్లు డాక్టర్ జి . సామ్మేల్ తెలిపారు. శనివారం(నేడు) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ క్యాంప్ లో చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్, హిపాటో జలియరీ, గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ అవినాష్ తిప్పని, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాహుల్ నారాయణ్ మద్ది, గైనకాలజిస్ట్ , ప్రసూతి వైద్యులు డాక్టర్ సువిత్ర తిప్పని లు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని డాక్టర్ జి. సామ్మేల్ తెలిపారు.

# ఏజెన్సీ విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న ఐటీడీఏ అధికారులు

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలి పూనెం సాయి డిమాండ్

వాజేడు డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసి గ్రామాల్లో విద్య వ్యవస్థ మరింతగా దిగజారిపోయినట్లు పూనెం సాయి ఆరోపించారు. మండల కేంద్రములో గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కారం ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ.ఏజెన్సీ విద్య వైఫల్యం జరుగుతుందని, ఐటీడీఏ అధికారులకు ఎన్నో దరఖాస్తులు అందించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి విద్య అభివృద్ధి కోసం నిధులు ఎన్నో వస్తున్నప్పటికీ,రాష్ట్రంలో వివిధ ఆదివాసి గ్రామాల్లో విద్యాభివృద్ధి కనీసం నిధులు కూడా మంజూరు చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు,బడ్జెట్లో గిరిజన ప్రాంతాలకు ఎన్నో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ అభివృద్ధి నిధులు మాత్రం శూన్యంగానే ఉన్నాయని ఆయన అన్నారు.కోట్ల రూపాయలు వ్యయం చేసినప్పటికీ ఎందుకు ఏజెన్సీ విద్య అభివృద్ధి సాధించడం లేదో అర్థం కావడం లేదన్నారు,ఏజెన్సీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు తప్ప ,ఆదివాసి విద్యార్థులు లక్ష్యాలను మాత్రం సాధించడం లేదని,ఆదివాసి విద్యార్థుల్లో నైపుణ్యం కనీసం కూడా పెరగడం లేదన్నారు,ఏజెన్సీ ప్రాంతంలోని విద్య



రోజుకి అంతరించిపోతుందని అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా మౌనం పటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి విద్యార్థులకి విద్య అందని ద్రాక్ష పండు వలె తయారవుతుందని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా పరిధిలోని మండలంలో విద్య వ్యవస్థ పూర్తిగా కుంటూ పడడంతో ఆదివాసి సమాజం విద్యకు పూర్తిగా దూరమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతాలలో విద్య నియామకాలు ఐటీడీఏ ద్వారా జరగాలని,సిఆర్టిలగా మొదటి ప్రాధాన్యత ఆదివాసులకు ఇవ్వాలని ప్రభుత్వాడిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది యువతీ యువకులు ఉన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతవరకు ఆదివాసులు విద్యకి దూరమవుతున్నారంటే ఇది కేవలం ప్రభుత్వ అధికారుల తప్పిదమని ,ఆదివాసి గ్రామాలలో ఐటీడీఏ అధికారులు పాఠశాలలో పర్యటించకపోవడం ఆదివాసి విద్యార్థులు విద్యారంగంలో ఎలా?ముందుకు సాగుతారని ఆయన అన్నారు.గతంలో విద్య వ్యవస్థ నియామకాలు జరగడం అది చాలా దుర్మార్గం అని జిల్లా విద్యాధికారి డిడి పోచం చాలా తప్పిదాలు చేశారని ఆయన వల్లే ఈరోజు ఆదివాసి గ్రామాల్లో సరైన విద్యా విద్య అందటం లేదని,ఒక స్కూల్కు వచ్చేసి ఒక్కరే ఉపాధ్యాయులు ఉంటున్నారని దీనివల్ల ఆదివాసి పిల్లలు సరైన విద్యని అందుకోలేకపోతున్నారని ఆయన అన్నారు,వెంటనే జిల్లా విద్యాధికారి డిడి పోశాని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ములుగు జిల్లా కలెక్టర్ ఏజన్సీ విద్యపై సమగ్ర సర్వే చేసి ఆదివాసి సమాజానికి మెరుగైన విద్య అందించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు పూనెం ప్రతాప్,కారం ఆనంద్,సతీష్ తదితరులు ఉన్నారు.

## భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి భారత దేశానికి తీరని లోటు

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం కేసముద్రం మార్కెట్ యార్డులో దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంటసంజీవరెడ్డి మాట్లాడుతూ..డాక్టర్ మన్మోహన్ సింగ్ తన నిజాయితీ, దృఢ సంకల్పంతో ఆర్థిక ప్రగతికి చేసిన విశేష కృషితో దేశ ప్రజల మనసులో చిరస్మరణీయులు అయ్యారని,దేశానికి ఆయన అందించిన సేవలను ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో దేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించిందని,ఆయన మృతితో భారతదేశం ఒక గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో చైతన్యం తెచ్చాయని,ప్రధానిగా ఉన్నప్పటికీ డాక్టర్ మన్మోహన్ సింగ్ నిరాడంబరమైన జీవితం గడిపి పలువురికి మార్గదర్శకంగా నిలిచారని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, బండారు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్లు ఓలం రమేష్, మహమ్మద్ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు,మండల నాయకులు దామర కొండ ప్రవీణ్ కుమార్,బానోత్ చిన్న వెంకన్న,అల్లం గణేష్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, పోకల శ్రీనివాస్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, షేక్ ముజ్జు, నూకల వెంకటేశ్వర్లు, సామల నరసయ్య, పరాంకుశం శ్రీహరి, తోట అఖిల్, సుందర్ వెంకన్న, బనిశెట్టి వెంకటేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయిన భారతదేశం




ఇనుగుర్తి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):భారత దేశ మాజీ ప్రధానమంత్రి,ఆర్థిక సంస్కరణల రూపకర్త,మచ్చలేని రాజనీతిజ్ఞుడు డాక్టర్ మన్మోహన్ సింగ్(92) మృతి పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంతాపం తెలియజేస్తూ మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పూల మాలలు వేసి,మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరిందని,ఆంధ్ర ఎంపీలు తెలంగాణ బిల్లుకు మద్దతు తెలపకపోయినా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సొంత ఊరిలోనే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ఆలోచనతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని,పౌరుల గుర్తింపు కోసం 12 విశిష్ట అంకెలతో కూడిన ఒక గొప్ప ఆధార్ గుర్తింపు కార్డు జారీ, అటవీ హక్కుల చట్టం,పంటలకు బీమా,సున్నా రూపాయలతో బ్యాంకు ఖాతా,ఆశా వర్కర్లను తీసుకొచ్చిన గొప్ప ఆర్థిక వేత్త అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బైరు అశోక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,గుజ్జునూరి బాబురావు,భూక్య వెంకన్న,మీటు నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది జీతాలు విడుదల చేయండి సారు




### పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె

### పంచాయతీ సిబ్బందికి సిఐటియు, ఏఐటియుసి,టియుసిఐ,ఐఎఫ్టియు సంఘాల మరియు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

ఇనుగుర్తి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ సిబ్బందుల జీతాలు గత ఎనిమిది నెలలుగా రాకపోవడంతో పంచాయతీ సిబ్బంది సమ్మెబాట పట్టారు.శుక్రవారం మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు టెంట్ వేసి టోకెన్ సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలను విడుదల చేయాలని,వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు.పంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,పదవి విరమణ పొందిన తర్వాత 5 లక్షల రూపాయలను చెల్లించాలని అన్నారు.అదేవిధంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు,విధుల్లో మరణించిన లేదా అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.దీక్షలో కూర్చున్న పంచాయతీ కార్మికులకు సిఐటియు,ఏఐటియుసి,టియుసిఐ,ఐఎఫ్టియు సంఘాలు మరియు బీఆర్ఎస్ నాయకులు మద్దతుగా నిలిచి వారికి చల్లని పానీయాలు త్రాపించారు.ఈ కార్యక్రమంలో జల్లే జయరాజు,సోమారపు ఎల్లయ్య,బోళ్ళ రాములు,గోపాన్దాస్ ఎల్లయ్య,బూర యాకలక్ష్మి,పప్పుల ఉమ,గుజ్జునూరి ప్రసాద్,లింగాడపు దర్గయ్య,గుజ్జునూరి యాకమ్మ,ఇసంపెల్లి సోమక్క,మంగళపెల్లి వీరయ్య,ఎర్రం పార్వతమ్మ,పుర్రం భిక్షం,తమ్మడపల్లి సుగుణ,గుజ్జునూరి యాకయ్యలకు మద్దతుగా వివిధ సంఘాల నాయకులు మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకుల నివాళులు



రేగొండ(కొత్తపల్లిగోరి),డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): గోరికొత్తపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేస్తూ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించినట్లు ఒక ప్రకటన ప్రకారం తెలిపారు.మన్మోహన్ సింగ్ విలక్షణమైన పార్లమెంటేరియన్ గా మహోన్నత సేవలు అందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు జోరు సుదర్శన్, వైనాల ప్రభాకర్, ఓం ప్రకాష్, జూపాక అశోక్, పల్లెబోయిన తిరుపతి, జూపాక మొగిలి , తుమ్మరపెల్లి ప్రేమాజి, సూరం నాగరాజు, రాజేందర్, ఈర్ల శ్యామ్, ఎల్ల స్వామి, రాజేశ్, యాకు బాబు, తిరుపతి, శంకర్, వనం పోషాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జీవినిస్టు విధానాలకు వ్యతిరేకంగా న్యూ డెమోక్రసీ పార్టీ అంతర్గతంగా పోరాడుతోంది

### జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న

### సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరణ

నెల్లికుదురు డిసెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) జీవినిస్టువిధానాలకు వ్యతిరేకంగా న్యూ డెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలుగా అంతర్గతంగా పోరాడుతుందనిసిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు ఆలకుంట్ల సాయన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సదస్సు సంబంధిత పోస్టర్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆవిష్కరించారు.అనంతరం సాయన్న మాట్లాడుతూఈనెల 28నకొత్తగూడెంలో జరిగేజరిగే సదస్సుకు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలనిపిలుపునిచ్చారు.న్యూ డెమోక్రసీ పార్టీఅనేక సంవత్సరాలుగా అంతర్గతంగా పోరాడుతూవస్తున్నారని,ఇదే క్రమంలోమనజిల్లాలోఅనేకమందిభూపోరాటాలలోఅమరులైనారని,విప్లవకారుల నాయకత్వన ఎంతో మందికి పోడుభూములుపంచిందని అన్నారు.ఈ



కార్యక్రమంలో తొర్రురు డివిజన్ నాయకులు అశోద యాకుబ్,బోంత దేవరాజ్,సాయిలు,బోంతు గంగయ్య,శివరాత్రి ఉప్పలయ్య,కోమురయ్య, ఎల్లయ్య,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప... కేసముద్రం శ్రీధర్మశాస్తనే శరణం అయ్యప్ప





### కేసముద్రం శ్రీధర్మశాస్తనే శరణం అయ్యప్ప
### శోభాయ మానంగా అయ్యప్ప నగర సంకీర్తన
### వైభవంగా అయ్యప్ప పంబారట్టు
### కేసముద్రం చెరువులో అయ్యప్ప స్వామికి జలక్రీడ
### అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన కేసముద్రం

కేసముద్రం ,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప...అంటూ అయ్యప్ప నామస్మరణతో కేసముద్రం మార్మోగింది. కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప మాలదారులు భక్తులతో సందడిగా మారింది. మండల పూజ ముగింపు ఉత్సవాలలో భాగంగా



దేవాలయ గర్భగుడి నుండి ఉత్సవ విగ్రహాన్ని ఏకశిలా పదినిమిట్టాంబడి నుండి తీసుకువచ్చి ఊరేగింపు రథంపై ప్రతిష్టించారు. ఈ మేరకు పంబారట్టు జల క్రీడ కేసముద్రం చెరువులో కన్నుల పండుగగా జరిగింది. జల క్రీడలో భాగంగా అయ్యప్ప స్వామికి పసుపుతో కేరళ రాష్ట్రంలోని శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబనదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో కేసముద్రం శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయ ప్రధాన ప్రధాన తాంత్రి వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములతో అభిషేకాలు (జలక్రీడ ఉత్సవాలు) వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములు భక్తులు గర్భగుడి నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన రథం పై స్వామిని ప్రతిష్టించి రథాన్ని నడిపి ఊరేగింపు ప్రారంభించారు. మహిళలు కోలాటం , మాలాదారులు నృత్యాలతో అయ్యప్ప స్వామి గుడి నుండి కేసముద్రం విలేజ్ చెరువు వద్దకు నగర సంకీర్తన జరిగింది. ఈ మేరకు కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవ సొసైటీ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి పొలేపల్లి యాకుబ్ రెడ్డి ,కోశాధికారి బోగోజు నాగేశ్వరా చారి, సీనియర్ గురు స్వాములు,గురు స్వాములు, అయ్యప్ప మాలదారులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### స్టడీ మెటీరియల్ లను ఉపయోగించుకొని అత్యధిక మార్కులు సాధించాలి
### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి
### యాదవ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నెల్లికుదురుడిసెంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి స్టడీ మెటీరియల్ ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికలవిద్యాలయంలో యాదవ రెడ్డి సహకారంతో జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా పదవ తరగతివిద్యార్థినిలకు ఉచిత స్టడీ మెటీరియల్ లను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి మండల విద్యాశాఖ అధికారి రాందాస్ మాట్లాడుతూఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ,స్టడీ మెటీరియల్ లను ఉపయోగించుకొని అత్యధికఉత్తీర్ణత శాతాన్ని పొంది,జిల్లాకుమంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మందుల శ్రీరాములు,ఎఫ్ ఏ ఓ మహంకాళిబుచ్చయ్య,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణ చందర్,రిసోర్స్ పర్సన్ ఆగుర్తి సురేష్,ఉపాధ్యాయులు,విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్సు లో ప్రసవం
## తల్లి బిడ్డ క్షేమం




కేసముద్రం, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం కల్వల గ్రామ శివారు వనాల కుంట తండ కు చెందిన ధరావత్ కవిత కు శుక్రవారం పురిటి నొప్పులు అధికం అవడంతో 108 కి సమాచారం ఇవ్వగా సమీపంలో ఉన్న కేసముద్రం అంబులెన్సు మరొక అత్యవసర కేసు లో ఉన్నందున తొర్రూర్ 108 అంబులెన్సు కు సమాచారం ఇవ్వగా హుటా హుటిన భాదితురాలు దగ్గరికి చేరుకొని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించు క్రమంలో మార్గ మధ్యలో నొప్పులు అధికం అవడం తో వెహికల్ పక్కకు ఆపి డెలివరీ చేయగా సదరు మహిళ పండంటి ఆడబిడ్డ కు జన్మనివ్వగా,తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు.108 సిబ్బంది ఈ ఎం టి రఘు చుక్కల, పైలట్ గంజి నవీన్ సమయస్ఫూర్తి పట్ల కవిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐసీటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో జనవరి 5వ తేదీన జరుగు ఏఐసిటియు రాష్ట్ర జనరల్ బాడీ సమావేశమును విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీని మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గోనె కుమార్ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించ డంలో ఏమి పట్టనట్లు వ్యవహరి స్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు మాత్రం అనుకూలంగా ఉండడానికి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేసినారని ఆయన దుయ్యబట్టారు.ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లా డుతూ... అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఈ పాలకులకు ఇవేమీ పట్టట్లేదని ఆయన అన్నారు.అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాల్సి ఉండగా ఇవేమీ పాలకులకు పట్టట్లేవని ఆయన అన్నారు.కార్మికుల హక్కులను సాధించు కోవడానికి పోరాటాలు రూపొందించడానికి ఈ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశ నిర్వహిస్తున్నట్లు కంచ వెంకన్న తెలిపారు. ఈ బైక్ ర్యాలీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి పెద్ద మిల్ మీదుగా చిన్న మిల్లు,మార్కెట్ నుండి దర్గా వరకు కొనసాగింది. ఈ బైక్ ర్యాలీ కార్య క్రమంలో పాల్గొన్నవారిలో వేల్పుల వెంకన్న ,నేరడ వీరస్వామి,గుగులోతు రాజు,ధారావత్ వీరన్న, కర్ణాకర్, గుగులోతు లక్ష్మణ్,భానోత్ ఈసు, అనుమాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత



కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మాజీ సర్పంచులు అభివృద్ధి పనుల కోసం చేసిన పెండింగ్ బిల్లులని విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు యాదయ్యగౌడ్ పిలుపు మేరకు శుక్రవారం కేసముద్రం మండల మాజీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎన్నామల ప్రభాకర్,కొండ్రెడ్డి శ్రీ వాణి రవీందర్ రెడ్డి, ఘనపారపు సరిత రమేష్,హుస్సేన్ నాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## -అసమానతలు లేని నవ భారత నిర్మాణానికి సిపిఐ నూరేళ్ళ పోరాటం.



### -ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య ): అసమానతలు లేని నవ భారత నిర్మాణానికి సిపిఐ నూరేళ్లు గా పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కురవి మండల కేంద్రం లో నియోజకవర్గ కార్యాలయంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు.పార్టీ శ్రేణులతో ప్రదర్శనగా అమరవీరుల స్థూప%శీ%,కార్మిక విగ్రహాల వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో తెలంగాణ తొలి, మలి దశ పోరాటల్లో సిపిఐ తనదైన పాత్ర పోషించిందని అయన అన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి, కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టి, ఆయా ప్రాంతాలలో భూస్వాముల ఆగడాలను దోపిడీని అరికట్టిన ఘనత సిపిఐ పార్టీ దేనని అయన అన్నారు. అణగారిన వర్గాల ప్రజల్లో చైతన్యాన్ని నింపి,పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు చేసి సజీవమైన వందేళ్ళ ఘన చరిత్ర కలిగిన పార్టీ ఒక్క సిపిఐ మాత్రమేనని కొనియాడారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య కురవి గ్రామ కార్యదర్శి తుర్క రమేష్ కన్నే వెంకన్న దూదికట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు,రవి, నర్సింగం గురవయ్య,బసవ కొమురయ్య, కే వీరన్న, నాగమణి మల్లమ్మ, బానోతు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ



### రెండు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల విలీనంతో

### బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దాం

కేసముద్రం,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య):డిసెంబరు 28న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ శు క్రవారం మండల కేంద్రంలో కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు హలవత్ లింగ్యా, కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్ లు మాట్లాడుతూ..సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు.కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రజా యుద్ధ పంథా ప్రతిఘటన పోరాటలను మరింత ముందుకు తీసుకుపోవడానికి మరింత బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ కలయిక, విలీనం దోహదపడుతుందని వారు అన్నారు. ప్రజలు, ప్రజా స్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయ కులు కొట్టం అంజయ్య, అన్నారపు హనుమంతు బట్ట మేకల రాజు, మిట్ట గడుపుల వెంకన్న, బండి రాజు, పాషా,పిన్నోజు చంద్రమౌళి,సజ్జనపు సరస్వతి, సకినాల ఐలయ్య,జాటోత్ మంజుల,నూకల లింగయ్య,జయమ్మ, రంగమ్మ, బద్రు, నాగు, వూదరి వీరయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి

మరిపెడ,డిసెంబర్ 27,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో కాడెద్దు మీద కరెంటు తీగ పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది.బాధితుడి తెలిపిన వివరాల ప్రకారం బానోతు చందు %వా%/: భీమ వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు, వారికి ఉన్న రెండే ఎద్దు రోజు లాగే వరిగడ్డి వేసి నీళు తాపిచ్చి ఒక దగ్గర కడదామని తీసుకెళ్లగా కరెంటు తీగ తెగి పడడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.వ్యవసాయానికి సహాయంగా తోడుగా నిలిచే ఎద్దు చనిపోయిన విషయాన్ని తెలుసుకొని రైతు బిక్కుబిక్కుమంటూ రోగిస్తున్నాడు పలువురు రైతులకు కంటతడి పెట్టారు. ఆ ఎద్దు ఖరీదు సుమారు 60 వేల వరకు ఉంటుందని తోటి రైతులు అంటున్నారు.



# సమ్మె బాట పట్టిన గ్రామపంచాయతీ కార్మికులు




కమలాపూర్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టారు. కమలాపూర్ గ్రామపంచాయతీ మండల శాఖ జేఏసీ పిలుపు మేరకు రెండు రోజుల టోకెన్ సమ్మె చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. మొదటగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు వారి డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. వారి డిమాండ్లలో ప్రధానంగా గ్రామపంచాయతీ బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకై ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని జీ.వో నెం. 60 ప్రకారం వేతనాలను కేటగిరీల వారీగా చెల్లించాలని, జీ.వో నెం. 51ని సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు.

అంతేకాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, ఆన్ లైన్లో నమోదు కాని పంచాయతీ కార్మికులందరిని పేరు నమోదు చేసి వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ అవసరాల కోసం కార్మికుల సంఖ్యను పెంచాలని, అలాగే కార్మికులందరికీ ఇందిరమ్మ కేటాయించాలని, చనిపోయిన, అనారోగ్యానికి గురైన కార్మికులకు సంబంధించిన కుటుంబ సభ్యులకు వారి స్థానంలో ఉద్యోగవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించని యెడల రాబోయే రోజుల్లో సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని, రానున్న స్థానిక ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా కార్మిక నాయకులు హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల భాస్కర్, కమలాపూర్ మండల అధ్యక్షులు ఇసంపల్లి ఐలయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పురుషోత్తం, రమేష్ నరేష్, సురేష్, జి. రమేష్, గీత, రమ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ముందడుగు



### బలపడుతున్న వరంగల్ తూర్పు జర్నలిస్టుల సంకల్పం

### త్వరలో తాత్కాలిక కమిటీకి ప్రణాళిక సిద్ధం

వరంగల్ ప్రతినిధి డిసెంబర్27 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత వరంగల్ జిల్లా హన్మకొండ,వరంగల్ జిల్లాలు గా ఏర్పడిన నాటి నుండి ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న పంచాయితీలు, సమస్యలు,చిన్న చూపుల వలన నివురు కప్పిన నిప్పులా కొంత మంది తీరు తయారయ్యింది అన్నారు. అలా జరుగుతున్న సంఘటనలకు హన్మకొండ వేరు వరంగల్ వేరుగా ప్రెస్ క్లబ్ కావాలనే వాదనకు శుక్రవారం బీజం పడింది.కొందరు మీడియా పాయింట్ పెట్టుకుని హన్మకొండ ప్రెస్ క్లబ్ నుండి ఆదాయం తీసుకుందామని కొంత మంది సభ్యుల ఆలోచన లను మెజారిటీ సభ్యులు మాత్రం వరంగల్ ప్రత్యేక ప్రెస్ క్లబ్ కు ఆమోదం తెలపడం తో వరంగల్ ప్రెస్ క్లబ్ కు త్వరలో తాత్కాలిక కమిటీకి ప్రణాళికలు సిద్ధం చేశారు.ప్రత్యేక వరంగల్ ప్రెస్ క్లబ్ కోసం వరంగల్ తూర్పు జర్నలిస్టులు శుక్రవారం మ్యూజికల్ పార్క్ లో సమావేశ అయ్యారు.సుమారు మెజారిటీ శాతం పాత్రికేయుల తో సమావేశం ఏర్పాటు చేసుకోవడం చూస్తుంటే వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు కు బలం పెరుగానుందని భహిర్గతం అయ్యింది.ఈ సందర్బంగా పాత్రికేయులు తమ అభిప్రాయాలు వ్యక్త పరుస్తూ గ్రేటర్ వరంగల్ రెండు జిల్లాలు గా ఏర్పడడం తో వరంగల్ కు ప్రత్యేక ప్రెస్ క్లబ్ కావాలని మెజారిటీ జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న హన్మకొండలోని వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రస్తుతం హన్మకొండ జిల్లాలో ఉన్నందున హన్మకొండ ప్రెస్ క్లబ్ గా,వరంగల్ లో ఏర్పాటు చేసే ప్రెస్ క్లబ్ కు వరంగల్ ప్రెస్ క్లబ్ గా ఏర్పాటు చేయాలని వాదనలు వినిపించారు. త్వరలో వరంగల్ ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసి నిర్మాణం దిశగా అడుగులు పడే అవకాశం శుక్రవారం ఏర్పడడం తో వరంగల్ తూర్పు జర్నలిస్టులు ఆనందాన్ని వెల్లడించారు. పాత ప్రెస్ క్లబ్ మెంబర్ షిప్ కోసం కాయ్యాలకు కాలు దువ్వేదానికంటే వరంగల్లో ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడమే ఉచితమని తూర్పు జర్నలిస్టులు భావించడం గమనార్హం. కొందరు జిల్లా రాష్ట్ర యూనియన్ నాయకులు అడ్డుకాలు వేయకుంటే త్వరలో వరంగల్లో ప్రెస్ క్లబ్ కు అడుగులు పడడం ఖాయమని మెజారిటీ జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఒకరికి ఒకరం అండగా ఉంటాం

కమలాపూర్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చల్లూరి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు విరిగి దీనస్థితిలో తెలుసుకున్న 2006-07 వ బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులు నాగరాజు ఇంటికి వెళ్లి పరామర్శించి తన వైద్య ఖర్చుల నిమిత్తం 21600 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు రాజేష్, తిరుపతి మాట్లాడుతూ చల్లూరి నాగరాజు మాతో పాటు పాఠశాలలో చదువుకున్నాడని నిరుపేద కుటుంబంలో జన్మించిన నాగరాజు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు అని అన్నారు. వృత్తిరీత్యా వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు విరిగి దీనస్థితిలో ఉన్నాడని తెలుసుకుని తమ వంతుగా మిత్రుడికి ఆపదలో అండగా ఉండాలని ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఇలా మాలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ఒకరికి ఒకరం అండగా నిలబడతామన్నారు. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కిషోర్,సతీష్, అనిల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



మొగుళ్లపల్లి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి రిపోర్టర్ చింతకింది రమేష్-శ్రావణి అమ్మ గార్డెన్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భల్గురి తిరుపతిరావు, చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్, వేములపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరెల్లి రమేష్ గౌడ్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, ముడుపు రవీందర్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



మొగుళ్ళపల్లి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోని వివాహ వేడుకలకు భూపాల్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొగుళ్ల పల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి రిపోర్టర్ చింత కింది రమేష్- శ్రావణి వేదిక అమ్మ గార్డెన్ లో, ఇసిపేట గ్రామానికి చెందిన గాజుల నాగరాజు- రమ్య శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో, ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఎరుకల నరసింహారెడ్డి దివ్య రెడ్డిల వివాహ వేడుకలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కలపల్లి రాజు, మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, నడిగోడి రాము, ఏలేటి శివ రెడ్డి , నరసింహారెడ్డి, బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తాటిచెట్టు పై నుండి కింద పడి

### చికిత్స పొందుతూ గీతా కార్మికుడు మృతి

### మొగుళ్ల పల్లిలో విషాదం



మొగుళ్ళ పల్లి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ) తాటి చెట్టు పై నుంచి కిందపడి చికిత్స పొందుతూ గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన నాగపురి వెంకటస్వామి (55) నిత్య గీతా కార్మికుడు మృతి చెందాడు. గురువారం సాయంత్రం కల్లు గీసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు చెట్టు నుంచి జారి కింద పడడంతో చాతి, పక్కటెముకలు భాగాల్లో బలమైన గాయాలై చెట్టు వద్ద పడి లేవలేని స్థితిలో ఉండగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం హుటాహుటిన హనుమకొండలోని ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడు భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**మంచికి మారుపేరు వెంకటస్వామి**

కళ్లు గీతా వృత్తి నమ్ముకొని జీవిస్తూ, అందరికీ తలలో నాలుకగా ఉండే వెంకటస్వామి మృతితో మండల కేంద్రంలో విషాదం నెలకొంది. ఆయన మరణ వార్త తెలుసుకున్న , ప్రముఖులు, ప్రజలు పాల్గొని కన్నీళ్ళ పర్వతమయ్యారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



**వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కట్కూరి**

పరకాల రూరల్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పరకాల బస్టాండ్ కూడలి వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కట్కూరి మాట్లాడుతు1991 లో పీవీ నర్సింహారావు ప్రభుత్వం లో మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రి గా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంట్ లో కీలక పాత్ర పోషించడం జరిగింది అని అన్నారు. ,2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ,సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్యలతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతు దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగు లు వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కు వినతి



**కాంగ్రెస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న యాదవ్**

దేవరుప్పుల డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామ - సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని లైటింగ్ ఏర్పాటుకు కృషి చేయాలని శు క్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు మండల పార్టీ యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పులిగిల్ల వెంకన్న మాట్లాడుతూ సింగరాజుపల్లి టోల్ ప్లాజా యజమాన్యం సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో ప్రజలు ఆశించిన సెంట్రల్ లైటింగ్ కలగా మిగిలిందని అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సెంట్రల్ లైటింగ్ తో కళకళలాడుతుందని ఆశించిన ప్రజానీకం కల కలగానే మిగిలిందని సెంట్రల్ లైటింగ్ లేక రాత్రివేళలో వాహనదారులు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని టోల్ ప్లాజా యజమాన్యం, అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని వీలైనంత త్వరగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి లైటింగ్ రిపేరు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని అన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సెంట్రల్ రైటింగ్ మరమ్మత్తుల కోసం తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాలకుర్తి సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ తోటకూరి సంతోష్ కారుపోతుల విజయ్ ఆకుల సంతోష్ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



పరకాల రూరల్ డిసెంబర్ 27 మేజర్ న్యూస్: నడికూడ మండలం, నర్సక్కపల్లి అంబేద్కర్ కాలనీకీ చెందిన కొడపాక రాధమ్మ అకాల మరణం చెందగా సమాచారం తెలుసుకున్న గ్రామ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు రాధమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..వారితో పాటు మాజీ జెడ్పిటిసి సుమలత కరుణాకర్, మాజీ ఉప సర్పంచ్ ధర్మారావు,నాయకులు వరికెల కిషన్ రావు, నాగుర్ల సంతోష్ రావు మోర్తాల దేవేందర్,మోహన్ బాబు, జన్ను స్వామి, విజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర ధనుర్మాసం లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి**



కొత్తగూడ, డిసెంబర్, 27 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్త గూడ మండల కేంద్రం లోని బూరుగుగుంపు లో శు క్రవారం నాడు మార్గశిర మాసం (ధనుర్మాసం) ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన టువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అను బంధ ఆధ్యాత్మిక గ్రంథాల ను శుక్రవారం కొత్తగూడ మండలం లోని పాత గుంపు ఏరియా లో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథముల ప్రచారం నిర్వహించారు,వారు మాట్లాడుతూ..మార్గ శిర మాసం లో శిరము అనగా తల అని మార్గం అనగా దారి అని, తల లోనికి దారి అనే విధానం ఉన్నది అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు యొక్క జ్ఞానాగ్ని ని పొందిన శిష్యుడు కార్తీక మాసం లో దీపపు వెలుగు లో అనగా యోగ మార్గం లో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసం లో తలలోని ఆత్మ వద్దకు చేరుటకు సులభముగా దారి ఏర్పడుతుంది అనేందుకు గుర్తు గా ఉంది,కాబట్టి మార్గశిర మాసం లో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలి , దైవ భక్తి తో గ్రంథ పఠనం తో జ్ఞానం లో ఉండాలని ప్రబోధించారు. మార్గం లో ప్రయాణించి జీవుడు తాను శూన్య మాసమైన ధనుర్మాసం లో గురువును శరణు వేడి తాను శూన్యం గా మిగిలిపోతే ఉత్తరాయణం లో మోక్షం నకు చేరగల డు.అని తెలిపారు,ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాస మితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు సభ్యులు కృష్ణవేణి,రజిత, లలిత, హేమలత, సుష్మ,పాపక్క, వరుణ్, వీరలక్ష్మి, హేమశ్రీ, ఇందు శ్రీ, ధనలక్ష్మి, స్వరూప, రేఖలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన

## నివాళులర్పించిన కార్పొరేటర్ జక్కుల



కాజీపేట డిసెంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట చౌరస్తాలో కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మన్మోహన్ సింగ్ దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని, ఒక ఆర్థిక మేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల రవీందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకుష్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులు సిరిల్ లారెన్స్, జయకర్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు నీలక్క, సరోజన, బర్ల రాజ్, శ్రీకాంత్, భైరబోయిన రమేష్, భరత్, రెహమతుల్లా, బి రాము, కరుణాకర్, బొందియాల్, శివరాం, రవి, విజయ్, రాజేష్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్యే

## కడియం కు వినతి



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కేంద్రం హన్మకొండలోని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి కడియం శ్రీహరికి తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తన నివాసంలో కలిసి తమ సర్వీస్ క్రమబద్ధీకరించాలని, తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక ఇబ్బంది పడుతున్నామని, తమ పిల్లలకు ఉన్నత విద్య అందించలేక ఇబ్బంది పడుతున్నామన్నారు.పాఠశల విద్యాశాఖలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తొమ్మిది విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 19325 మంది ఉన్నామన్నారు. హనుమకొండ జిల్లాలో 413 మంది వరంగల్ జిల్లాలో 478 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని అప్పటివరకు తక్షణమే పేస్కేల్ అమలు చేసే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ వేలేరు ఎస్ ఓ శ్రవంతి, ముప్పారం మాధవి , ఉద్యోగులు సునీత, ఊర్మిళ, తిరుమల, సుమలత, స్వాతి, తదితర కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను

# జయప్రదం చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ



## రెండు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల విలీనంతో

## బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దాం

కొత్తగూడ, డిసెంబర్,27 (మేజర్ న్యూస్ సూర్య)నేడు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయా లని కోరుతూ శుక్రవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాల డుగు కృష్ణ స్మారక భవనం లో పోస్టర్లు ఆవిష్కరించ డం జరిగింది.ఈ సంద ర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, జిల్లా నాయకులు బుర్క వెంకటయ్య లుమాట్లాడుతూ..సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు నేడు అనగా (డిసెంబర్ 28న) సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతు న్నాయని తెలిపారు. కా మ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రజా యుద్ధ పంథా ప్రతిఘటనపోరాటలను మరింత ముందుకు తీసుకుపో వడానికి మరింత బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిం చడానికి ఈ కలయిక, దోహదపడుతుందనివారు అన్నారు. ప్రజలు, ప్రజా స్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల కార్యకర్తలు నేడు జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టెం అచ్చ న్న,గట్టి సురేందర్, యాద గిరి యుగంధర్, గజ్జి సోమన్న, బుర్కా బుచ్చి రాములు, గజ్జి లింగన్న, పసునూరిరాజమల్లు, అడ్డూరి వెంకన్న, పివైఎల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్,తదితరులుపాల్గొన్నారు.

# నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాం





## -ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలి

## -ఎమ్మెల్యే మురళీనాయక్

## ఆకస్మికంగా ఏరియా ఆసుపత్రి తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య ):అస్పత్రి కు వచ్చే ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు, సిబ్బందికి ఎమ్మెల్యే మురళీనాయక్ సూచించారు.మహబూబా బాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ శు క్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వైద్యుడైన ఎమ్మెల్యే మురళీనాయక్ రోగుల రిపోర్ట్ లను, చికిత్స అందుతున్న తీరును పరిశీలించారు.ఏరియా అస్పత్రి లో వైద్యం అందు తుందా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. చుట్టూ పక్కల గ్రామాల పేద ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ప్రతి ప్రభుత్వవైద్యశాలలోను కార్పోరేట్ ఆసుపత్రుల స్థాయిలో వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేవిధంగా ముందుకు సాగుతోందని తెలిపారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్ సంబంధించిన పనులను పరిశీలించారు. ఇప్పటికే డయాలసిస్ సెంటర్ నిర్మాణం ఆలస్యమైందని, సోమవారం వరకు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు మెరుగైన చికిత్స కోసం అందుబాటులోకి తీసుకొనిరావాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ కూడా పరిశీలించి బయట కన్నా రోగులకు తక్కువ ధరలను భోజనం అందించాలని నిర్వాహుకులకు ఎమ్మెల్యే మురళీనాయర్ తెలిపారు.ఆయన వెంట వైద్య సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మాజీ ప్రధాని,మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళు లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొత్త గూడ డిసెంబర్ 27 (సూర్య మేజర్ (న్యూస్) కొత్త గూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 2నిమిషాలు మౌనం పాటించారు. చరిత్రలో స్థానాన్ని కలిగినటువంటి వ్యక్తి, నీతి నిజాయితి పరుడు, వివాద రహితుడు అజాతశత్రువు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య అన్నారు. దేశ ప్రగతిని గాడిలో పెట్టినటువంటి వ్యక్తి మన్మోహన్,2004 నుంచి 2014 వరకు10సంవత్సరాలు విశాల భారత దేశానికి ప్రధానిగా చేశారని, ఏ ఒక్కరు కూడా వేలు ఎత్తిచూపని వ్యక్తిత్వం ఆయనదని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసే విధంగా మన్మోహన్ సింగ్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి చూపారని అన్నారు. మన్మోహన్ సింగ్ మరణం పార్టీకే కాకుండా దేశానికి లోటు అని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని మధాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు సినియర్ నాయకుడు చిలుకాని శ్రీను కూమారుడు చిలుకాని నవీన్ (23) ఇటీవల మరణించగా శుక్రవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్ నాయక్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల పార్టీ నాయకులు అనంతోజు కృష్ణమూర్తి శీల తిరుమలేశ్ యాదవ్ తాటిపెల్లి మహేష్ మడికొండ ఎల్లయ్య తాళ్లపల్లి మహేష్ ఎండి యాకూబ్ పాషా స్థానిక నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ బానోత్ యాకు నాయక్ మాజీ సర్పంచ్ గుర్రం స్రవంతి క్రాంతి కుమార్ భూక్యా శ్రీను నాయక్ నాగరాజు గుర్రం యాకస్వామి బెజగం ఎల్లయ్య గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# పెన్షన్ దారులను పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్



### పెన్షన్ల పెంపుపై మాటెత్తని సీఎం రేవంత్‌రెడ్డి

### వచ్చేనెల పెన్షన్లను అమలు చేయకుంటే ధర్నాలు చేస్తాం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్

దేవరుప్పుల డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ సర్కార్‌కు పెన్షన్‌దారులు కనబడడం లేదా అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో పెన్షన్ దారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని పెన్షన్ దారులకు ఆశపెట్టి అధికారంలోకి వచ్చాక వారికి ఇస్తామన్న పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం కావస్తున్నా ఆసరా పెన్షన్ దారులకు పెంచి ఇస్తామన్న పెన్షన్లను ఇవ్వలేదని మండిపడ్డారు. వచ్చే నెలలోపు పెంచుతామన్న పెన్షన్‌ను విడుదల చేయాలని, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెన్షన్ దారులతో కలిసి రోడ్డెక్కి భారీ ఎత్తున ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అబద్ధపు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచుతుందని హెద్దేవ చేశారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన అన్ని పథకాలను వెంటనే అమలు చేయాలని లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్ నాయక్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల పార్టీ నాయకులు అనంతోజు కృష్ణమూర్తి బస్వ వెంకన్న శీల తిరుమలేశ్ యాదవ్ తాటిపెల్లి మహేష్ మడికొండ ఎల్లయ్య ఎండి యాకూబ్ పాషా తాళ్ళపల్లి మహేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో పులి కలకలం







### ప్రజలను అప్రమత్తం చేసిన అటవీశాఖ అధికారులు

### పాదముద్రల ఆధారంగా గుర్తించే ప్రయత్నం

### కొత్తగూడ ఎఫ్ ఆర్ ఓ వజహత్

కొత్తగూడ డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ ఏజెన్సీలో చాలా రోజుల తరువాత పులి సంచరి స్తుందనే సమాచారం గిరిజన ప్రాంత ప్రజల్లో కలకలం రేపింది. మండలంలోనిఓటాయికొనాపూర్,సాధిరెడ్డి పల్లి పరిధిలోని ఉన్న అటవీ ప్రాంతాన్ని డీ ఎఫ్ ఓ విశాల్, ఎఫ్ డీ ఓ చంద్రశేఖర్ లా ఆదేశాల మేరకు నర్సంపేట రేంజ్ పరిధిలోని నీ మూడు చుక్కలపల్లి పరిధిలో ఉన్నటువంటి కొత్తగూడ రేంజ్ అటవీ ప్రాంతాన్ని కొత్తగూడ రేంజ్ అధికారి వజహత్ నేతృత్వంలో ఆ ప్రాంతాలాన్ని క్షుణంగాపరిశీలించారు..అటవీ జంతువు ఈ ప్రాంతంలో తిరిగినట్టు ఏమైనా పాదముద్రలు ఉన్నాయా? ఏ జంతువు అనేది వాటి పాదముద్రల ఆధారంగా గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అవసరమైతే అనుమానాస్పద ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు పెడతామన్నారు. అలాగే కోనాపూర్,సాధిరెడిపల్లి, ఓటాయి , సమీప గ్రామప్రజలు ప్రయాణాలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడ రేంజర్ వజహత్ సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ కరుణ,సెక్షన్ ఆఫీసర్ రాజేష్,బీట్ ఆఫీసర్లు వేణు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ పాత్ర కీలకమైంది






## మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వినమ్రతతో నివాళులు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య):ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు వినమ్రతతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి గుర్తింపు ఆధార్ కార్డు సృష్టించిన వ్యక్తి ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జీడీపీ వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారు, యూపీఏ ప్రభుత్వంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఆర్టీఐ, ఉపాధి హామీ పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టడంలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. తెలంగాణ ఉద్యమ నేతలతో కలిసి ఢిల్లీలో వారిని కలవడం మరువలేనిది, సకల జనుల సమ్మె, విద్యార్థుల అసహజ మరణాల గురించి వివరంగా అడిగి తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీతో చర్చించి ప్రక్రియలో పూర్తి సహకారం అందించిన వారి సేవలను జాతి ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ నాయకులు ఓడపల్లి రవీందర్ బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ పారుపల్లి శ్రీను ఉప్పుల ఉప్పలయ్య దౌపాటి రవి జక్కుల గంగరాజు భూక్య మల్లేష్ బుర్ర ప్రభాకర్ దౌపాటి నరసింహ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కోనాపురం అటవీ ప్రాంతంలో

## పెద్దపులి సంచారం

## కొత్త గూడ ఎస్ ఐ పి కుశకుమార్

కొత్తగూడ డిసెంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య)నల్లబెల్లి మండలంలో గురు వారం రోజునఅటవీప్రాంతంలో పెద్దపులి అడుగు జాడల్ని గుర్తించిన ప్రజలు, నిర్ధారించిన అటవీ అధికారులు. అవే గుర్తుల్ని శుక్ర వారం రోజున కొత్తగూడ మండలంకోనాపురం అటవీ ప్రాంతంలో గుర్తించడం జరిగింది. కావున కొత్తగూడ మండలప్రజలందరూఅప్రమత్తంగా ఉండలని. పశువుల కాపర్లు కొద్దిరోజులు పశువులు మేపడానికిఅడవికివెళ్లకపోవడం మంచిదిని ప్రజలంతా తమ వ్యవసాయ పనులను త్వరగా ముగించుకొని చీకటి పడక ముందే ఇంటికి చేరుకోవ లని రాత్రి వేళలో బయట తిరగడం శ్రేయస్కరం కాదని తప్పని పరిస్థితుల్లో ఒంటరిగా వెళ్లకుండా ఉండడం మంచిది. ఒకవేళ మీ గ్రామాల్లో పెద్దపులి సంచారానికి సంబంధించి ఎటువంటి ఆనవాళ్లు గుర్తించిన వెంటనే పోలీసువారికి మరియు అటవీ అధికారులకు సమాచారం అందించాలని. దయచేసి పుకార్లను వ్యాప్తి చేయవద్దు, ఎటువంటి సమాచారం ఉన్న అధికారులకుతెలియజేయవలసిందిగా ఎస్ ఐ పి కుశకుమార్ మండల ప్రజలకు సూచనలు చేశారు.

